# ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసేలా దివ్యాంగ శక్తి పథకం...ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...






పెన్ పవర్, విజయవాడ, మార్చి, 18. అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా ముందడుగు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సాధికారతకు కొత్త శక్తినిచ్చేందుకు దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ప్రగతి దిశగా పయనించేందుకు ఈ పథకం దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి.. ఉప ముఖ్యమంత్రి, .. మంత్రి నారా లోకేష్‌తో కలిసి మంగళగిరిలో ప్రారంభించిన అనంతరం విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ - సిటీ టెర్మినల్ ఒకటో నంబరు ప్లాట్‌ఫాం వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో కొంత దూరం ప్రయాణించారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని వారికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గతంలో ఉన్న నిబంధనలను తొలగించి దివ్యాంగ శక్తి ద్వారా 21 కేటగిరీల్లో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్నవారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి పథకాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లాలోనూ అన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమాలు జరిగాయన్నారు. సమాజం అభివృద్ధి పథంలో పయనించాలంటే అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చేయూతనివ్వాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి కూడా ఈ పథకం చేయూతనిస్తుందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వారిని సమాజంలో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ టి.సాయిచరణ్ తేజ, బస్టాండ్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సీహెచ్ సూర్య పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు....

# విత్తనం నుంచి విక్రయం వరకు చంద్రబాబు రైతుకు అండగా నిలుస్తున్నారు : ప్రత్తిపాటి

జగన్ ఐదేళ్లలో రైతును వంచించి, సాగును భారంగా మార్చాడు.

జగన్ ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు చంద్రబాబు చెల్లించారు.

ఉద్యాన పంటల సాగుకు కూటమి ప్రభుత్వం విరివిగా రాయితీలు ఇస్తోంది.

సబ్సిడీపై డ్రోన్లు, తైవాన్ స్ప్రేయర్లు, యాంత్రీకరణ పరికరాలు అందిస్తోంది.

సాగులో మెళకువలు, సాంకేతికతపై రైతులకు అవగాహన పెంచేందుకే రైతన్నా మీకోసం.

చిలకలూరిపేట, నాదెండ్ల మండలాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని

రైతులతో మాట్లాడి, వారికి ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలు.. అన్నదాత సుఖీభవపై అవగాహన కల్పించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 18 : చిలకలూరిపేట : గత ప్రభుత్వం రైతుల్ని దగా చేస్తే.. కూటమి ప్రభుత్వం రైతుకష్టాన్ని గుర్తించి వ్యవసాయానికి దన్నుగా నిలుస్తోందని, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ మూడు విడతల సాయం రూ.20వేలు అందించిన ముఖ్యమంత్రి, తానిచ్చిన సూపర్ సిక్స్ హామీని నిలబెట్టుకున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కూటమి నాయకులతో కలిసి చిలకలూరిపేట మండలం కోమటినేనివారి పాలెం, గంగన్నపాలెం.. నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామాల్లో పర్యటించారు. ముందుగా రైతులతో మాట్లాడి మిర్చి, మొక్కజొన్న దిగుబడుల గురించి తెలుసుకున్న ప్రత్తిపాటి, కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, రాయితీపై అందించే యాంత్రీకరణ పరికరాల గురించి వివరించారు. ప్రభుత్వం నిర్వహించే రైతన్నా మీకోసం కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని కూటమి శ్రేణులు, అధికార యంత్రాంగం రైతులకు అర్థమయ్యేలా వివరించాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్ర రైతాంగానికి పరాభవ నామ సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇర్లపాడు గ్రామసభలో గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

జగన్ బకాయిపెట్టిన ధాన్యం బకాయిలు చంద్రబాబు చెల్లించారు.

గత పాలకులు రైతులకు మొండిచెయ్యి చూపించి, వారిని మాయమాటలతో మోసగించారని, ఆఖరికి ధాన్యం బకాయిలు కూడా చెల్లించని ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లను చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక చెల్లించారన్నారు.

విత్తనం నుంచి విక్రయం వరకు చంద్రబాబు రైతులకు అండగా నిలుస్తున్నారు

ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు రైతులకు విత్తనాల నుంచి పంటల విక్రయం వరకు అన్నీ సకాలంలో అందిస్తూ వారికి అన్నివేళలా అండగా నిలుస్తోందన్నారు. రైతుల కష్టం, వారి క్షేమం గురించి ఆలోచించే నాయకుడు చంద్రబాబు అన్నారు. ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం కోసం ప్రభుత్వం 2.15 లక్షల మంది రైతులకు, రూ.1857 కోట్ల సాయం అందించిందన్నారు. నీటి వసతి ఉన్న రైతులు ఉద్యాన పంటల సాగుతో అధికలాభాలు పొందవచ్చన్నారు. డ్రోన్ల సాయంతో పురుగుమందుల పిచికారీ తేలికైందని, ఒక్కరోజులో 20, 25 ఎకరాలకు పురుగుమందు చల్లవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. రూ.8లక్షల సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే డ్రోన్లను రైతులు సాగుకు వినియోగించుకోవాలన్నారు. రూ.10వేల సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లను అందిస్తున్నారని, సన్నచిన్నకారు రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించే పంట ఉత్పత్తులకు మంచి ధర అందించేందుకు ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రైతు నాయకులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, జాకోబు రాజు, గ్రామ నాయకులు లింగయ్య, నాగేశ్వరరావు, మామిల్లపల్లి చందు, ఉమామహేశ్వరరావు, కోటి లింగం, అశోక్, కృష్ణమ నాయుడు, మన్నం శివయ్య, సర్పంచ్లు కోటేశ్వరమ్మ, దేవదానం, మోహన రాజేశ్వరి, గ్రామ నాయకులు, అగ్రికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఉచిత బస్సు పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పల్నాడు కలెక్టర్ కృత్రిక శుక్ల





అమరావతి పెన్ పవర్ ప్రతినిధి మార్చి 18:పల్నాడు జిల్లా అమరావతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్సు పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి కార్యక్రమానికి హాజరై దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం చేసిన ఎమ్మెల్యే. దివ్యాంగులతో కలిసి కూర్చుని భోజనం చేసి మానవత్వాన్ని చాటిన ఎమ్మెల్యే, కలెక్టర్. ప్రతి దివ్యాంగుడు గౌరవంతో జీవించాలి అన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్న ఎమ్మెల్యే. సంక్షేమమే లక్ష్యంగా రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు మరిన్ని సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా | ఎన్.టి.ఆర్. జిల్లా | గుంటూరు జిల్లా | పల్నాడు జిల్లా | బాపట్ల జిల్లా

# ఉచిత ప్రయాణమే కాదు.. ఆత్మ గౌరవ అస్త్రం...





పెన్ పవర్, గుంటూరు, మార్చి, 18. దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించిన దివ్యాంగ శక్తి పథకం కేవలం బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాదని, అది వారి ఆత్మాభిమానాన్ని కాపాడే అస్త్రమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరులో దివ్యాంగ శక్తి పథకాన్ని బస్టాండ్ లో పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సుల్లో దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రయాణించారు. దివ్యాంగులతో మాట్లాడి నూతన పథకం ప్రవేశపెట్టిన సందర్భంగా వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 12.5 లక్షల మంది దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేలా దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచినట్లు తెలిపారు. ఇదే కాకుండా దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి కోసం స్వయం ఉపాధి రుణాలు అందించినట్లు చెప్పారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ద్వారా దివ్యాంగుల ఆత్మాభిమానాన్ని కాపాడామని చెప్పారు. బస్సుల్లో దివ్యాంగులకు ఒక సీటు రిజర్వేషన్ ను పక్కాగా అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పడానికి సంతోషిస్తున్నామని అన్నారు. దివ్యాంగ నాయకులు పోక బాలాజీ, జబ్బు మంగ తదితరులు పాల్గొన్నారు. ఉచిత ప్రయాణమే కాదు.. ఆత్మ గౌరవ అస్త్రం

దివ్యాంగ శక్తి ఒక దివ్యాంగులకు వరం

దేశంలోనే ప్రప్రథమం కావడం విశేషం

పింఛన్ రెట్టింపు చేసిన ఘనత కూటమిదే..

దివ్యాంగులకు అండగా నిలిచిన సీఎం, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు

గుంటూరులో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

హాజరైన పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, కూటమి నాయకులు

దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించిన దివ్యాంగ శక్తి పథకం కేవలం బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాదని, అది వారి ఆత్మాభిమానాన్ని కాపాడే అస్త్రమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరులో దివ్యాంగ శక్తి పథకాన్ని బస్టాండ్ లో పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సుల్లో దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రయాణించారు. దివ్యాంగులతో మాట్లాడి నూతన పథకంప్రవేశపెట్టినసందర్భంగా వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 12.5 లక్షల మంది దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేలా దివ్యాంగశక్తి పథకాన్నిముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,డిప్యూటీసీఎంపవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.గతవైసీపీ ప్రభుత్వంలోదివ్యాంగుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచినట్లు తెలిపారు. ఇదే కాకుండా దివ్యాంగులఆర్థికాభివృద్ధి కోసం స్వయం ఉపాధి రుణాలు అందించినట్లు చెప్పారు.బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ద్వారా దివ్యాంగుల ఆత్మాభిమానాన్ని కాపాడామని చెప్పారు. బస్సుల్లో దివ్యాంగులకుఒక సీటురిజర్వేషన్ ను పక్కాగా అమలు చేసేందుకు సీఎంచంద్రబాబునాయుడుస్పష్టమైన ఆదేశాలిచ్చా రని పేర్కొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పడానికి సంతోషి స్తున్నామని అన్నారు. దివ్యాంగ నాయకులు పోక బాలాజీ, జబ్బు మంగ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులకు ఎన్ని కష్టాలో



పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 18: పలక బల్పం పట్టి అక్షరాలు దిద్దుకునే వయసులో ఈ చిన్నారులకు తాగునీటి కష్టాలు బరువు బాధ్యతలు తప్పడం లేదు ఇందుకు ఉదాహరణ ఇది బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని రెడ్డిపాలెం భవనం వారి పాలెం పంచాయతీ పరిధిలోని కొత్త రెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని నలుగురు విద్యార్థులు 25 లీటర్ల బబుల్ వాటర్ క్యాన్లో చేతి పంపు వద్ద నీటిని నింపుకొనేదృశ్యంబాధాకరం. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తారని పాఠశాలకు పంపిస్తుంటే చిన్నారులచే ఈ విధంగా మోయలేని భారమైన పనులు చేయిస్తారా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేసి చూడాల్సి ఉంది.

# గ్యాస్ సిలిండర్లు అందక వినియోగదారుల ఇక్కట్లు

## సాంకేతిక లోపం అంటూ కాలయాపన చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలు




పెన్ పవర్ కారంపూడి మార్చి 18: గ్యాస్ సిలిండర్లు అందక వినియోగదారులు కు అగసాట్లు తప్పడం లేదు గంటల తరబడి గ్యాన్ ఏజెన్సీ కార్యాలయం వద్ద పడి కాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. కారంపూడి లో భారత్ గ్యాస్ ఏజెన్సీ గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతుంది. మండలంలోని 15 గ్రామాలలో భారత్ గ్యాస్ ను గ్రామాల్లో భారత్ గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. ఇటీవల ఏర్పడిన సంక్షోభంతో ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నారు. గ్యాస్ బుక్ చేసిన సిలిండర్లు అందడం లేదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు ఏజెన్సీలు కొందరి బినామీలకు సిలిండర్లను అందిసస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.వారు అధిక ధరలకు బ్లాకులో విక్రయించడం జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. 45 రోజులు దాటిన వినియోగదారులకు గ్యాస్ బుక్ చేసుకుంటే గ్యాస్ కూడా అందించడం లేదని ఫిర్యాదులు ఉన్నాయి. కారంపూడి లోనే ముగ్గురు వ్యక్తులు గ్యాస్ సిలిండలను వినియోగదారుల ఓటీపీలు చెప్పి సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని విమర్శలు ఉన్నాయి. గ్యాస్ బండలను తీసుకునేందుకు గ్యాస్ కార్యాలయానికి వెళ్లిన సాంకేతిక లోపం అంటూ ఏజెన్సీలు చెబుతున్నారు. ఉన్నతాధికారులు గ్యాస్ కొరత లేదని సాంకేతిక లోపం కూడా తలెత్తడం లేదని చెబుతున్నప్పటికీ ఏజెన్సీలు మాత్రం వినియోగదారులను ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. వినియోగదారులు మరొక గ్యాస్ ఏజెన్సీని కారంపూడిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు న్యూ, ఇండియన్,భారత్, వంటి గ్యాస్ ఏజెన్సీలు ఉన్నప్పటికీ కారంపూడిలో మాత్రం భారత్ గ్యాస్ మాత్రమే ఉంది హెచ్.పీ గ్యాస్ మాత్రం పిడుగురాళ్ల నుండి కొంతమంది వినియోగదారులకు గ్యాస్ అందించడం జరుగుతుంది. ఉన్నతాధికారులు సాంకేతిక సమస్యను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో మరొక గ్యాస్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు....

# ముఖ్యమంత్రి స్ఫూర్తితో బాపట్ల బస్టాండ్ వద్ద ప్రత్యేక పూజలు బస్సు జెండా ఊపి ప్రారంభం.

**దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పక్షపాతి - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**







పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'దివ్యాంగ శక్తి' పథకాన్ని బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘనంగా ప్రారంభించారు. దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పథకాన్ని ప్రారంభించిన అనంతరం, ఎమ్మెల్యే బాపట్ల బస్టాండ్ నుంచి దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బాపట్ల నుండి పిట్టలవానిపాలెం వరకు ప్రయాణించిన ఆయన, బస్సులో దివ్యాంగుల పక్కన కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ప్రయాణం సాగించడం అక్కడి వారిని ఆకట్టుకుంది. తొలుత బాపట్ల పాత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, దివ్యాంగుల కోసం కేటాయించిన బస్సును పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ ఈరోజే మంగళగిరి నుండి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ప్రయాణించి ఈ పథకానికి అంకురార్పణ చేశారు. వారి స్ఫూర్తితోనే బాపట్లలో కూడా మేము ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాం. దివ్యాంగుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. వారికి సామాజిక భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పించేందుకే ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఈరోజే ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.

పథకాన్ని ప్రారంభించిన అనంతరం, ఎమ్మెల్యే సామాన్యుడిలా దివ్యాంగులతో కలిసి బాపట్ల నుంచి పిట్టలవానిపాలెం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణ పొడవునా దివ్యాంగుల పక్కన కూర్చుని, వారి సాధకబాధకాలను, ప్రభుత్వం నుంచి వారు ఆశిస్తున్న సాయం గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుంది. మీకు వచ్చే సమస్యలను నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు. ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలు ప్రతి దివ్యాంగుడికి అందేలా చూస్తాం అని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తమతో కలిసి ప్రయాణించడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,బిజెపి నాయకులు బాలనారాయణ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, ఆర్టీసీ అధికారులు మరియు పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 18: బుధవారం స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దివ్యాంగ శక్తి పథకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ఒక విశేషమైన రోజుగా ఆయన అభివర్ణించారు. మహిళలు సబలం అవటం కొరకు, వారి అవసరాల నిమిత్తం ప్రభుత్వం మహిళలకు శ్రీ శక్తి పథకం అందజేయడమైనదని ఆయన అన్నారు. ఈరోజు దివ్యాంగుల కొరకు దివ్యాంగ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని విస్తరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంద్రధనస్సు కార్యక్రమం కింద వివిధ పథకాలు ప్రవేశపెట్టడమైనదని అన్నారు. దివ్యాంగుల శక్తి పథకాన్ని ప్రజాప్రతినిధులు వారి వారి నియోజకవర్గాలలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 40 శాతం మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. జిల్లాలో సదరం ధ్రువీకరణ పత్రాలు 22,518 మంది పొంది ఉన్నారని వీరందరూ ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులో దివ్యాంగులు 50 శాతం రాయితీతో ప్రయాణమునకు అవకాశం కలదని, ఇప్పటినుండి ఈ పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకం సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు మరియు ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించడానికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు.

దివ్యాంగశక్తి పథకాన్ని వినియోగించుకోవడానికి దివ్యాంగులు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. సదరం సర్టిఫికెట్లు లేని వారు సర్టిఫికెట్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా బస్సు ప్రయాణాలలో దివ్యాంగులకు ఉచితంగాను, వారితో పాటు వచ్చే ఎస్కార్ట్ వారికి టికెట్ చార్జీలో 50 శాతం రాయితీ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. పై తెలిపిన బస్ సర్వీసులో ఉచితంగాను, నాన్ స్టాప్, ఇంటర్ స్టేట్, సప్తగిరి ఎక్స్ప్రెస్ మరియు అల్ట్రా డీలక్స్ బస్సులకు పిడబ్ల్యుడి యొక్క పథకంతో ఎస్కార్ట్ తో సహా చార్జీల 50 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. బస్సులో ప్రయాణించినప్పుడు దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ నకలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్సీ బస్సు పాస్ లబ్ధిదారులందరూ గడువు ముగిసే తేదీ వరకు ప్రస్తుతం ఉన్న బస్సు పాసుల ఆధారంగా పై రాయితీ పొందేందుకు అనుమతించబడతారని ఆయన అన్నారు. చెల్లుబాటు అయ్యే బస్సు పాసులు చూపించినప్పుడు జీరో చార్జి టికెట్ లేదా 50% రాయితీ టికెట్ జారీ చేయబడుతుందని ఆయన తెలిపారు. దివ్యాంగ దరఖాస్తుదారులు వాట్సఅప్ ఆధారిత సేవ మన మిత్ర" ద్వారా బస్ పాస్ సౌకర్యాన్ని కూడా పొందవచ్చన్నారు. పిడబ్ల్యుడి బస్సు పాస్ యొక్క చెల్లుబాటు తేదీ పూర్తయిన తర్వాత పాస్ హోల్డర్లకు కొత్త బస్ పాసులు జారీ చేయబడతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని దివ్యాంగులందరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. పథకాల అమలులో వచ్చే ఇబ్బందులను అధిగమించి ముందుకు వెళ్లాలని, బస్ స్టేషన్లను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని, సిబ్బంది అందరూ సక్రమంగా పని చేయాలని, బస్సుల్లో దివ్యాంగుల కొరకు ప్రత్యేక సీట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్టీసీ అధికారులకు తెలిపారు. బస్సులలో సీట్ల సర్దుబాటు విషయమై ఆర్టీసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. చీరాల నుండి తెనాలికి నేరుగా బస్సు సౌకర్యం లేదని, ఈ విషయమై పై స్థాయి అధికారులతో చర్చించి సమస్యను తీర్చుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. అదేవిధంగా బాపట్ల నుండి బెంగళూరు హైదరాబాద్ కు బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

దివ్యాంగ శక్తి పథకం కొరకు ఏర్పాటు చేసిన బస్సును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ వారి అధ్యక్షతన పసుపులేటి లక్ష్మీనారాయణ అనే దివ్యాంగునిచే పచ్చ జెండా ఊపించి బస్సు ప్రయాణమును, అదేవిధంగా బస్సుల్లోనికి దివ్యాంగుల ప్రవేశానికి దివ్యాంగునిచే పచ్చ రిబ్బన్ కత్తిరింపచేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బస్సు ప్రయాణం ఆర్టీసీ బస్టాండ్ నుండి జిల్లెలమూడి గ్రామం వరకు సాగింది. ఈ ప్రయాణంలో జిల్లా కలెక్టర్ జీరో టికెట్టును దివ్యాంగునికి అందజేశారు. ఈ ప్రయాణంలో కలెక్టర్ దివ్యాంగుల యొక్క సమస్యలను, ఈ పథకం ద్వారా వారు పొందే లాభాన్ని, ఈ పథకాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటారు, వారికి ఏ విధమైన సహాయ సహకారాలు కావలెనని ఆయన దివ్యాంగులను అడిగి తెలుసుకున్నారు.

దివ్యాంగశక్తి పథక ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన విందులో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొని వారితో సహపంతి భోజనం చేశారు. వారితోపాటు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, పరిపాలన అధికారి మల్లికార్జున్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారి వెంట బాపట్ల జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సిహెచ్ విమల, బాపట్ల ఎంపీడీవో బాబురావు, ఆర్టీసీ సిబ్బంది, దివ్యాంగులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంఎల్ఎ దేవ

రాజోలు (కోనసీమ) : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 18: రాజోలు. బాలికల ఉన్నత పాఠశాల నందు బుధవారం రాజోలు నియోజకవర్గం శాసన సభ్యులు దేవ వరప్రసాద్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా దేవ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలోనూ మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నామకరణం చేసి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని నాణ్యత ప్రమాణాలతో కూడినటువంటి ఆహారాన్ని పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందని అన్నారు ఈ పథకం ద్వారా పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విదేశాలలో ఉపాధికి వెళ్ళినటువంటి తల్లిదండ్రుల బిడ్డలకు ఈ పథకం అద్భుతంగా ఉపయోగపడుతుందని అన్నారు. విద్యాశేఖామంత్రి నారా లోకేష్ బాబు ఈ పథకం ద్వారా విద్యార్థుల ఆరోగ్య ప్రమాణాన్ని పెంచాలని కఅషి చేస్తున్నారని, ఈ పథకం పట్ల వారికి ఉన్న చిత్త శుద్ధికి అభినందనలు తెలియజేసారు. విద్యార్థులతో కలసి భోజనం చేసిన అనంతరం విద్యార్థులతో వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో రాజోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి శ్రీనివాస్, రాష్ట్ర అప్కాబ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, రాజోలు ఎంపీపీ కడలి శ్రీ దుర్గా మోహన్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బందెల పద్మ, చాగంటి స్వామి, అడబాల విజరు, కోళ్ల బాబి, గుండాబత్తుల తాతాజి, రేఖపల్లి శ్రీనివాస్, షేక్ ఇస్మాయిల్, బొమ్మిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మసీదుల సేవకులకు గౌరవపూర్వక కానుకలు.**

**కులమతాలకు అతీతంగా సేవ చేయడమే వేగేశన ఫౌండేషన్ లక్ష్యం**





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 18: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు మరియు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు తన ఉదారతను చాటుకున్నారు. బుధవారం బాపట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ మసీదులలో నిరంతరం సేవలు అందిస్తున్న ఇమామ్ లు మరియు మౌజన్లకు వేగేశన ఫౌండేషన్ తరపున రంజాన్ తోఫా" ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం క్రమశిక్షణ, త్యాగం మరియు దాతృత్వానికి నిదర్శనం. సమాజంలో శాంతిని, ఆధ్యాత్మికతను పెంపొందించడంలో ఇమామ్ లు, మౌజన్ల పాత్ర ఎంతో కీలకమైనది. పవిత్రమైన ఈ నెలలో వారికి చిన్నపాటి గౌరవ కానుకగా 'రంజాన్ తోఫా'ను అందజేయడం మా వేగేశన ఫౌండేషన్ పొందిన అదృష్టంగా భావిస్తున్నాను అని ఎమ్మెల్యే తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో, అల్లాహ్ దీవెనలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే అన్నారు. వేగేశన ఫౌండేషన్ కేవలం రాజకీయాలకు పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో ప్రతి పండుగకు నిరుపేదలకు, సేవా తత్పరులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. బాపట్ల నియోజకవర్గాన్ని మత సామరస్యానికి వేదికగా తీర్చిదిద్దడమే తన ఆశయమని ఆయన పునరుద్ఘాటించారు. తోఫా అందుకున్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే స్వయంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నియోజకవర్గ నాయకులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు ఎమ్మెల్యే చొరవను కొనియాడుతూ, తమకు అండగా నిలిచినందుకు ఇమామ్ లు మరియు మౌజన్లు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు దువా ఆశీస్సులు అందజేశారు.

# దివ్యాంగ శక్తి'తో చంద్రబాబు దివ్యాంగుల ఆర్థిక స్థిరత్వానికి, ఆత్మాభిమానానికి బాసట నిలిచారు : ప్రత్తిపాటి

**సంక్షేమ పథకాలపై వైసీపీ దుష్ప్రచారాన్ని దివ్యాంగులు తిప్పికొట్టాలి.**

**త్వరలోనే 3,500 కొత్త దివ్యాంగ పింఛన్లు మంజూరు.**

**దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించి, దివ్యాంగులకు ఆర్టీసీ టిక్కెట్లు అందించి, వారితో కలిసి బస్సులో ప్రయాణించి, భోజనం చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 18 : చిలకలూరిపేట : దివ్యాంగశక్తి పథకం ప్రారంభంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దివ్యాంగుల ఆత్మాభిమానానికి, ఆర్థిక స్థిరత్వానికి బాసటగా నిలిచారని ప్రత్తిపాటి తెలిపారు. సమాజ ప్రగతిలో దివ్యాంగులకు సమాన అవకాశాలు లభించాలన్న లక్ష్యంతోనే కూటమిప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

బుధవారం ఆయన పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమినాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్వయంగా ఆర్టీసీ టిక్కెట్లు అందించి, వారితో కలిసి బస్సులో ప్రయాణించిన ప్రత్తిపాటి.. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.

21 రకాల వైకల్య సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం అండగా నిలిచింది..

గత ప్రభుత్వం వైకల్యాన్ని కూడా తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొని, దివ్యాంగులను అవమానించిందని ప్రత్తిపాటి చెప్పారు. కానీ నేడు కూటమిప్రభుత్వం 40 శాతం వైకల్యమున్న ప్రతి దివ్యాంగుడు/రాలికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. 21 రకాల వైకల్యాలతో బాధపడే దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని దివ్యాంగులు.. వారి సహాయకులు 12.76 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. చంద్రబాబు, కూటమిప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలపై వైసీపీ చేస్తున్న విషప్రచారాన్ని దివ్యాంగులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

త్వరలోనే 3,500 కొత్త దివ్యాంగ పింఛన్ల మంజూరు

లత్వరలోనే నియోజకవర్గంలో 3,500 మంది దివ్యాంగులకు కొత్తపింఛన్లు మంజూరు కానున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. దివ్యాంగుల సంక్షేమం.. సంతోషం కోసం చంద్రబాబు ఆలోచించినంతగా నాడు.. నేడు.. రేపు ఎప్పుడూ ఎవరూ ఆలోచించలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్ ను రెండింతలు పెంచిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 5కోట్ల ప్రజల్లో అన్నివర్గాలకు ఏదోరకంగా ప్రభుత్వ మేలు జరగాలన్నదే చంద్రబాబు ఆలోచనని ప్రత్తిపాటి చెప్పారు. దివ్యాంగులు ఎప్పుడు ఏపనిమీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినా, అధికారులు వారితో మర్యాదగా ప్రవర్తించి, సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే ఆనంద బాబు





వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ మార్చ్, 18: రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న"దివ్యాంగ శక్తి" కార్యక్రమంలో భాగంగా,ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని బుధవారం వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ పథకం ద్వారా వారి దైనందిన జీవితంలో కీలకమైన మార్పు రానున్నదని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉపాధి,వైద్యం,విద్య వంటి అవసరాల కోసం ప్రయాణించే సమయంలో ఇకపై ఆర్థిక భారం తగ్గి, వారు మరింత స్వావలంబన సాధిస్తారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే దివ్యాంగులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో పెన్షన్లు పెంచినట్లు గుర్తు చేస్తూ,ప్రస్తుతం నెలసరి పెన్షన్ రూ.3000 నుండి రూ.6000కు పెంచడం వారి పట్ల ఉన్న నిబద్ధతకు ఉదాహరణ అని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు దివ్యాంగులతో కలిసి వేమూరు నుండి భట్టిప్రోలు మండలం వెల్లటూరు వరకు బస్సులో ప్రయాణం చేసి అనంతరం వారితో కలిసి భోజనం చేసారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిపిఓ ప్రభాకర్ రావు,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్,ఏఎంసి వైస్ చైర్మన్ అంశెట్టి కిషోర్, మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, తహసిల్దార్ సుశీల, టిడిపి నాయకులు మన్నే పసి,షేక్ అనీఫ్,బండారు సూరిబాబు,వేల్పుల రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత వ్యాఖ్యలు పార్టీ అభిప్రాయం కావు -- బీజేపీ స్పష్టం

## కూటమి ఐక్యతే మా బలం







నరసరావుపేట పెన్ పవర్ మార్చి18: నరసరావుపేట, పల్నాడు జిల్లా కూటమి ఐక్యతకు భంగం కలిగించే వ్యాఖ్యలతో బీజేపీకి సంబంధం లేదు. జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశి కుమార్ బుధవారం పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఏలూరి శశి కుమార్ అధ్యక్షతన మీడియా మరియు సోషల్ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇటీవల జరుగుతున్న ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. అయన మాట్లాడుతూ, వ్యక్తిగత వ్యాఖ్యలు – పార్టీకి సంబంధం లేదన్నారు. గత రెండు రోజులుగా నరసరావుపేట నియోజకవర్గంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అంశంపై స్పందిస్తూ, రంగిశెట్టి రామకృష్ణ జనసేన నాయకులపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అయన వ్యక్తిగతమైనవని స్పష్టం చేశారు. వాటిని భారతీయ జనతా పార్టీ వ్యాఖ్యలుగా పరిగణించవద్దని వారు కోరారు. కూటమి ధర్మం ప్రకారం తెలుగుదేశం, జనసేన మరియు భారతీయ జనతా పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని, భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యతను కొనసాగిస్తామని వారు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, ఎన్నికల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ కన్వీనర్ (ఇన్‌ఛార్జ్) వ్యవస్థ రద్దు చేయబడిందని వెల్లడించారు. కొత్త ఇన్‌ఛార్జ్‌ల నియామకం జరిగే వరకు జిల్లా బాధ్యులే సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారని వారు చెప్పారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ సమావేశంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ వల్లెపు కృపారావు, నరసరావుపేట పార్లమెంట్ మాజీ సంయోజక్ చిరుమామిళ్ల ఆదినారాయణ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి కృష్ణ మోహన్ శర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు ఇత్తడి కిరణ్, రూరల్ మండల అధ్యక్షుడు పొందుగల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి సీతారాం, పట్టణ ఉపాధ్యక్షుడు భాష తదితరులు పాల్గొన్నారు.

# జనసేనకు హక్కైన వాటా ఇవ్వాలి -- కార్యకర్తల గళం

### కూటమిలో సమానత్వమే నిజమైన న్యాయం
### 19 పోస్టులు కాదు, 33 శాతం హక్కు కావాలి
### జనసేన కార్యకర్తలకు న్యాయం ఎప్పుడు




నరసరావుపేట పెన్ పవర్ మార్చి18: నరసరావుపేట పల్నాడు జిల్లాలో మొన్న కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన లబ్ధిదారుల జాబితాపై స్పందిస్తూ, బుధవారం నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్ అష్రూఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్న విడుదల చేసిన 50 మంది లబ్ధిదారుల జాబితాలో కేవలం 19 మంది మాత్రమే జనసేన పార్టీకి చెందినవారని ఆయన తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు తెలుగుదేశం పార్టీకి చెందినవారా, బీజేపీకి చెందినవారా, వైసీపీకి చెందినవారా లేదా ప్రజా సంఘాలకు చెందినవారా అనేది తెలుగుదేశం పార్టీ స్పష్టంగా తెలియజేయాలని అయన డిమాండ్ చేశారు. నరసరావుపేట నియోజకవర్గంలో మొత్తం 1607 పోస్టులు ఉండగా, అందులో జనసేన పార్టీకి కేవలం 19 పోస్టులు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. ఇది శాతానికి వస్తే చాలా తక్కువగా ఉండి, జనసేన కార్యకర్తలకు అన్యాయం జరుగుతున్నదని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా, ఇప్పటివరకు జనసేన పార్టీ కార్యకర్తలకు సరైన న్యాయం జరగటంలేదని వారు పేర్కొన్నారు. జనసేన పార్టీకి రావలసిన 33 శాతం వాటాను కోరే హక్కు కార్యకర్తలకు ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నరసరావుపేట శాసనసభ్యుడు చదలవాడ అరవింద్ బాబు తగిన చర్యలు తీసుకొని జనసేన పార్టీకి న్యాయం చేయాలని జనసేన నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లెపూల దుర్గా కుమారి, ప్రధాన కార్యదర్శి ఆర్‌కే యాదవ్, కృష్ణంశెట్టి ఏడుకొండలు, చెన్నుపల్లి సాంబ, ఎస్‌కే బాషా, పసుపులేటి పార్ధసారధి, హనుమంతరావు, గొట్టిపాటి శివ, తెడ్ల వెంకటేశ్వర్లు, జడా నాని, వీరమహిళలు జడా శ్రావణి, అంబటి రేణుక, జక్కం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నాడు రంగులు.. హంగులు, నేడు ఉన్నత బోధన.. ఉత్తమ సౌకర్యాలు : ప్రత్తిపాటి

మంత్రి లోకేశ్ స్వల్ప కాలంలోనే రాష్ట్ర విద్యావ్యవస్థను ఉత్తమ ప్రమాణాలతో సంస్కరించారు.

మధ్యాహ్నభోజనం.. పాఠ్యపుస్తకాలు.. యూనిఫామ్... బోధన.. సౌకర్యాలు సహా ప్రతి అంశంలోనూ తనదైన మార్క్ పనితీరు చూపిస్తున్నారు.

ఉత్తమ పనితీరుతో విద్యాశాఖను దేశానికే ప్రామాణికంగా నిలిపారు.

కోమటినేని వారిపాలెం ప్రభుత్వ ఉన్నతపాఠశాలను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి, విద్యార్థులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 18 : చిలకలూరిపేట : గత ప్రభుత్వంలో నాడు.. రాష్ట్ర విద్యారంగం రంగులు.. అర్భాటపు హంగులకు పరిమితమై, దేశ విద్యావ్యవస్థకే మాయని మచ్చగా నిలిచిందని, నేడు కూటమిపాలనలో మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఉన్నత భోధన.. ఉత్తమ సౌకర్యాలు.. మెరుగైన ఫలితాలతో దేశానికే ప్రామాణికంగా నిలుస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.బుధవారం ఆయన కోమటినేని వారి పాలెం ప్రభుత్వ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి, స్వయంగా విద్యార్థులకు వడ్డించిన ప్రత్తిపాటి.. భోజనం ఎలా ఉందని, ఏ రోజు ఎలాంటి పదార్థాలు వడ్డిస్తున్నారని విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ పనితీరు నచ్చిందా అని విద్యార్థుల్ని ప్రశ్నించగా.. వారంతా ముక్తకంఠంతో చాలా బాగుందని ప్రత్తిపాటికి చెప్పడం గమనార్హం.

లోకేశ్ రాష్ట్ర విద్యాశాఖను దేశానికే ప్రామాణికంగా నిలిపారు...

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ప్రతి విద్యార్థి, క్రమం తప్పకుండా ఇంట్లో మాదిరే భోజనం చేయడానికి ఆసక్తి చూపాలని భోజన నిర్వాహకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బోధన, బోధనేతర సిబ్బందితో పాటు.. విద్యార్థుల బాగోగుల్ని కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ తన బాధ్యతగా తీసుకొని కసి, పట్టుదలతో పనిచేస్తారని ప్రత్తిపాటి చెప్పారు. ఆయన చేపట్టిన శాఖలన్నీ జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాయని, రాష్ట్ర విద్యాశాఖ కూడా దేశానికే ప్రామాణికంగా నిలవనుందనిప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

# పరిశ్రమల్లో వేసవి భద్రతా తనిఖీలు...కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలతో ప్రత్యేక బృందాల చొరవ...






పెన్ పబర్, విజయవాడ, మార్చి, 18.వేసవి నేపథ్యంలో పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర పారిశ్రామిక ప్రమాదాలు జరక్కుండా చూడటంలో భాగంగా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి (డీఐవో) ఎం.మధు తెలిపారు. బుధవారం ప్రత్యేక పారిశ్రామిక తనిఖీ బృందాలు కొండపల్లి ఐడీఏలోని నిఫ్టీ ల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పరిశ్రమల అధికారి మధు మాట్లాడుతూ పరిశ్రమలు, అగ్నిమాపక, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, పోలీసు, కార్మిక శాఖ, బాయిలర్, రెవెన్యూ, ఏపీఐఐసీ, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫార్మా, కెమికల్, సిమెంటు, బాణసంచా గోదాములు, ఎల్‌పీజీ బాట్లింగ్ యూనిట్లు, మధ్య, భారీ పరిశ్రమలు తదితరాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు సరిగా ఉన్నాయో లేదో చెక్‌లిస్టు ప్రకారం తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. అగ్నిమాపక పరికరాల పనితీరు, ప్రమాదకర రసాయనాల నిల్వ విధానం, విద్యుత్ వ్యవస్థల స్థితిగతులు, భద్రతా పరికరాల ధ్రువపత్రాలు, కార్మికుల భద్రత తదితరాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కొండపల్లి ఐడీఏలోని ఇన్‌కెమ్ ల్యాబ్స్, రాణి లైఫ్ సైన్సెస్, నిఫ్టీ ల్యాబ్స్, ఆర్చ్ ల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని, మాక్ డ్రిల్స్ కూడా చేస్తున్నట్లు పరిశ్రమల అధికారి మధు తెలిపారు....

# షేర్ మహమ్మద్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)...





పెన్ పవర్, విజయవాడ, మార్చి, 18. జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్‌పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంటశాల మరియు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి స్వయంగా భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచి, పరిశుభ్రత, పోషక విలువలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం స్కీం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు చదువుపై ఆసక్తి పెంచేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే వారు చదువులో మెరుగైన ఫలితాలు సాధించగలరని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీ సమయంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మెనూ ప్రకారం పోషకాహారం వండి విద్యార్థులకు సమయానికి అందించాలని వంట సిబ్బంది మరియు సంబంధిత అధికారులకు సూచించారు. పిల్లల ఆరోగ్యం, చదువు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులు మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సక్రమంగా చదువుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, వారికి ఉత్తమ విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ల అనంతరం విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపి వారి చదువులు, భవిష్యత్తు లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.

# జవహర్ నవోదయ కు ఇరువురు విద్యార్థులు ఎంపిక





భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 18:మండల కేంద్రమైన భట్టిప్రోలు లో విద్యనభ్యసిస్తున్న ఇరువురు బాలబాలికలు జవహర్ నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభను ఘనపరిచారు.స్థానిక భట్టిప్రోలు రామారావు ఎంపీపీ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న దీపాల శివప్రసాద్ కుమార్తె నాగిని సాయి,100 మార్కులకు గాను 87.50 మార్కులు సాధించి ఓవరాల్ గా 82వ ర్యాంకులో నిలిచింది,స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో విద్యనభ్యసిస్తున్న మోకా హర్షిత్ మొత్తం 100 మార్కులకు గాను 83.75 మార్కులు సాధించి ఓవరాల్ గా 169 ర్యాంకును కైవసం చేసుకున్నారు. వీరిరువురిని హెచ్ఎం షేక్ హుస్సేన్, విశ్వశాంతి కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు,రెండు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు అభినందించారు.

# కిల్కారి సేవలు పైన అవగాహన



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 18 : ఎడ్లపాడు : ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ని ఉప్పరపాలెం లో జరుగుతున్న ఇమ్యూనైజషన్ సెషన్ ని కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు సందర్శించారు. గర్భిణీ, బాలిశీతలకు కిల్కారి కాల్స్ పైన అవగాహన కల్పించడం జరిగినది . మాతా శిశు మరణాలు తగ్గించాలని ఉద్దేశంతో తో కేంద్ర ప్రభుత్వం కిల్కారి సేవలను గర్భిణీ, బాలింతల కు ప్రవేశ పెట్టారు. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లీ మరియు బిడ్డల యొక్క ఆరోగ్య సమాచారం అందిచబడుతుంది. ఈ కిల్కారి కాల్స్ గర్భిణీ 4 వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయి. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ నెల కు ఒక సారి గర్భిణీ, బాలిశీతల యొక్క మొబైల్స్ కి వస్తాయి . కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 , ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు మరియు బాలింతలు వాళ్ళ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్లు అయితే కాల్ వచ్చినపుడు తీసి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారు. ఒక వెళ్ళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చు. ఈ విధంగా సరైన సమయం సరైన సమాచారాన్ని విని పాటించటం ద్వారా తల్లీ బిడ్డలు ఆరోగ్యం గా ఉంటారు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలిశీతలు ఉపయోగిశీచుకోవాలిని కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ శివ నాగ లక్ష్మి, ఏఎన్ఎం విజయకుమారి , మరియు ఆషా లు సామ్రాజ్యం, మస్తానీ , పాల్గొన్నారు

# వికలాంగు సంక్షేమానికే అధిక ప్రాధాన్యత

పి గన్నవరం : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 18: కూటమి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్య ఇస్తోందని పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ అన్నారు. దివ్యాంగుల శక్తి పేరుతో ప్రభుత్వం వికలాంగులకు ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే పథకాన్ని ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ, ఏఎంసి ఛైర్‌పర్సన్ పెనుమాల లక్ష్మి కూటమి నేతలతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల:ఏ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వికలాంగులతో కలసి ఎంఎల్ఏ బస్సులో ప్రయాణించి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి ప్రత్యేకంగా భోజనం సదుపాయం కల్పించారు. అనంతరం వారికి భోజనం వడ్డించి వారితో కలసి భోజనం చేశారు. అనంతరం ఒఎన్‌జిసి అధికారులు అందించిన రెండు వాటర్ ట్యాంకులను ఆయన ప్రారంభించారు. ఏఎంసి ఛైర్‌పర్సన్ పెనుమాల లక్ష్మి మాట్లాడుతూ వికలాంగుల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ బొండాడ నాగమణి, టిడిపి కో కన్వీనర్ డివివి.సత్యనారాయణ, ఏఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, స్టేట్ డైరెక్టర్ లు,ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. పి.గన్నవరంలో బస్సులో వికలాంగులకు భోజనం ఇస్తున్న ఎంఎల్ఏ గిడ్డి

# ఉగాది ..కేవలం కొత్త సంవత్సరాది కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే శుభాది : ప్రత్తిపాటి

## రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం శ్రేణులకు, కూటమి నాయకులకు పరాభవ నామ నూతన సంవత్సరాది శుభాకాంక్షలు

## ఈ ఉగాది కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త విజయాలనిచ్చే శుభాది : ప్రత్తిపాట

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 18 : చిలకలూరిపేట : ఈ ఉగాది శుభాలకు ఆదిగా నిలవాలని, కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త విజయాల కలబోతగా మారి, ప్రతి తెలుగింటిలో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం శ్రేణులకు, మిత్రపక్షపార్టీల నాయకులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక పరాభవ నామ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు. నూతన తెలుగు సంవత్సరాది భానుడి తొలి కిరణాలతో పాటు మనందరి జీవితాల్లోకి కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త విజయాలు రావాలని, ఆ భగవంతుడి ఆశీర్వాదం, మన సంకల్పం, పట్టుదలతో అవన్నీ సాకారం కావాలని కోరుకుంటున్నాను. ఉగాది అంటే కేవలం కొత్త సంవత్సరాది ప్రారంభం మాత్రమే కాదు. మన ఆలోచనలు, మన హృదయాలు, మన జీవితాల్లో కొంగొత్త వెలుగులు శుభ ఆరంభం. సరికొత్త సంకల్పాల ప్రారంభం.

ఈ ఉగాది మన జీవితాలకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధురానుభూతులు ఇవ్వాలని, మంచి ఆలోచనలు, సత్కార్యాలకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. కూటమి పార్టీల్లానే ప్రత్తి కుటుంబం సంతోషంగా కలిసి మెలిసి ఉండాలని, కుటుంబ బంధాలను మరింత బలపరచుకోవాలని, ప్రతి ఒక్కరి మనసులో ఆనందం, మనశ్శాంతి, ఆత్మతృప్తి నిండాలని అభిలషిస్తున్నాను. ఉగాది పచ్చడి"లో ఉన్న ఆరు రుచుల్లా, జీవితం కూడా సుఖదుఃఖాలతో నిండినదేననే సత్యాన్ని గ్రహించి, అన్నింటినీ సమానంగా స్వీకరించే ధైర్యం, సహనం ఈ పర్వదినం నుంచే ప్రతి ఒక్కరూ



నేర్చుకోవాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో సూచించారు.

# జై జవాన్ జై కిసాన్ రైతులు సంక్షేమానికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ

## రైతన్న మీకోసం - మన మంచి ప్రభుత్వం, కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ పర్యటన

## నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు

## పమిడిపాడు గ్రామంలో జీవలకు గాలి, కుంటూ, వ్యాది నిరోధక టీకాలు వేయడం జరిగింది







నరసరావుపేట పెన్ పవర్ మార్చి18: నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం పమిడిపాడు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ ఎమ్మెల్యే - ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన రైతన్న మీకోసం - మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పమిడిపాడు గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించారు. ప్రజలతో మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చం నాయుడు, రైతులు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని రాష్ట్రల లో ఎక్కడా లేని విధంగా సంవత్సరం రూ.20000 రూపాయలు ఆర్థిక సాయం ప్రతి రైతుకి అందుతున్నాయని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతన్నని ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎప్పుడు మర్చిపోలేదని వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలని ఆర్టికల్చర్ చెర్రీ కల్చర్ సేంద్రీయ వ్యవసాయం అవగాహన సబ్సిడీ పైన పనిముట్లు. ట్రాక్టర్లు ఇవ్వడం జరుగుతుందని అయన తెలియజేశారు పమిడిపాడు గ్రామం ప్రశాంతమైన వాతావరణానికి నిలయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పశువైద్యశాఖ ఏడి, వారి వైద్య సిబ్బంది, అగ్రికల్చర్ అధికారులు, గ్రామ నాయకులు కంచెట్టి ప్రసాద్, బిజెపి నాయకులు రంగి శెట్టి రామకృష్ణ, పునాటి శ్రీనివాసరావు, మండల నాయకులు విశ్వేశ్వరరావు, చిన్న అబ్బాయి, కొల్లి వెంకటేశ్వర్లు, అబురి శ్రీనివాసరావు, అల్లూరి కోటేశ్వరావు, ఉమ్మడి కూటమి నేతలు, నాయకులు రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## దివ్యాంగులు అసాధారణ ప్రతిభావంతులు, వారి ఆత్మగౌరవమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట మార్చి 18: రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమానికి, వారి సర్వతోముఖాభివృద్ధికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో దివ్యాంగ శక్తి, ఇంద్రధనుస్సు పథకంలో భాగంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మీరు వికలాంగులు కాదు, అసాధారణమైన శక్తులున్న దివ్యాంగులు, శారీరక లోపం మీ ప్రతిభకు అడ్డంకి కాకూడదు మీలో ఉన్న పట్టుదల, ఆత్మవిశ్వాసం సామాన్యులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి, మిమ్మల్ని సమాజంలో సగర్వంగా తలెత్తుకుని తిరిగేలా చేయడమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన ఆశయం అని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గనిర్దేశంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఇంద్రధనుస్సు ద్వారా ఏడు రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తోడుగా వచ్చే అటెండెంట్‌కు టికెట్ ధరలో 50 శాతం రాయితీ, టిడ్కో ఇళ్లలో దివ్యాంగుల సౌకర్యార్థం మొదటి అంతస్తులోనే ఇళ్లను కేటాయించాలని నిర్ణయం. నిరుద్యోగ దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థిక సహాయం అందించి వారిని స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహం, దివ్యాంగుల కళ్లలో ఆనందం చూసినప్పుడే నాకు పూర్తి తృప్తి కలుగుతుందన్నారు. మీ ప్రతి అడుగులోనూ నేను తోడుంటాను అని అరవిందబాబు అన్నారు. మీరు ఆర్థికంగా ఎదిగి, పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి చేరుకోవాలని అయన ఆకాంక్షిస్తున్నాను అని ఎమ్మెల్యే భావోద్వేగంతో పలికారు.



ఉచిత బస్సు ప్రారంభించిన అనంతరం దివ్యాంగులతో కలిసి రావిపాడు వరకు బస్సులో ప్రయాణం చేయడం జరిగింది. అనంతరం నరసరావుపేట శాసనసభ్యులు వారి ఇంటి నందు గల తన క్యాంప్ కార్యాలయంలో ఆత్మీయ విందు ఇచ్చారు. దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. వారితో కొంతసేపు ముచ్చటించి వారికి ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్.ఎం, డి.ఎం, మున్సిపాలిటీ ఎంఈ, డిఈ, మునిసిపల్ అధికారులు, క్రాంతి కుమార్, కొట్ట కిరణ్ కుమార్, రంగు శెట్టి రామకృష్ణ, మన్‌శీ షరీఫ్, కపలవాయి విజయకుమార్, కొల్లి వెంకటేశ్వర్లు, షైక్ రఫీ, శివప్రసాద్, కూటమి నాయకులు మరియు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ పరాభవనామ సంవత్సరంలో వైభవంగా ఉండాలి....జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ....

పెన్ పవర్, విజయవాడ, మార్చి, 18.అజ్ఞానం, అహంకారం, బలహీనతలను జయించి ఉన్నత స్థితికి ఎదిగేందుకు ప్రతీక అయిన శ్రీ పరాభవనామ సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త విజయాల వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజల సంస్కృతిలో ఉగాది పండుగకు విశిష్ట స్థానం ఉందని, ఇది కేవలం కొత్త సంవత్సర ఆరంభం మాత్రమే కాకుండా ఆలోచనలు, ఆశయాలను పునర్నిర్మించుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని, కష్టాలను కూడా సానుకూల దృక్పథంతో స్వీకరించి ముందుకు సాగితేనే నిజమైన విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతికూల ఆలోచనలను దూరం చేసి సానుకూల దృక్పథంతో జీవించాలని, అహంకారాన్ని విడిచి వినయంతో ముందుకు సాగితే సమాజం అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ ఉగాది ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఎన్‌టీఆర్ జిల్లా విద్య, వ్యవసాయం, వాణిజ్యం పారిశ్రామిక, పర్యాటకం తదితర రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించి ప్రజల



సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు....

# మీ కోసం... దివ్యాంగ శక్తి





గుంటూరు,పెన్ పవర్, మార్చి 18 : కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. దివ్యాంగ శక్తి' పథకం అమలులో భాగంగా బుధవారం మంగళగిరి బస్ స్టేషన్ లో దివ్యాంగులతో ముఖాముఖి మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లోహౌహాదివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం లభిస్తుందన్నారు. దివ్యాంగులు సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేయవచ్చన్నారు. వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుందన్నారు. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 12.76 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు.హౌహాస్త్రీ శక్తి పథకం వర్తించే 7,264 బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఆర్టీసీలో సుమారు 73 శాతం బస్సులకు ఈ పథకాన్ని వర్తింప చేశారని తెలిపారు.

ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చన్నారు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారని చెప్పారు. ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం రూ.207 కోట్లు సబ్సిడీ అందిస్తుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి



భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 18:పిడుగుపాటుకు వివాహిత మృతి చెందిన సంఘటన భట్టిప్రోలు మండల పరిధిలో జరిగింది. భట్టిప్రోలు ఎస్ ఐ ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోవటంతో ఉరుములు మెరుపులతో వర్షం ప్రారంభమైంది.ఈ నేపథ్యంలో మండలంలోని రాచూరు గ్రామంలో ని పొలంలో పనిచేస్తున్న నగరం మండలం ధూళిపూడి గ్రామానికి చెందిన వనజ(35)పై పిడుగు పడిందన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను ధూళిపూడి వైద్యశాలలో ప్రాథమిక చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యం తెలిపారు.మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మీద కేసు నమోదు చేసి,పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ ఎం శివయ్య తెలిపారు.

# గ్యాస్ కొరతలేదు... ఆందోళన వద్దు... తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 18 : చిలకలూరిపేట : మండల పరిధిలో ఎల్ పీ జీ గ్యాస్ కు ఎటువంటి కొరత లేదని మండల తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో 5 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయని తెలిపారు.. బుకింగ్ చేసుకుని డెలివరీ అయిన 25 రోజుల తర్వాత మాత్రమే గ్యాస్ ఇవ్వబడుతుందని, గ్రామాల్లో 40 రోజులకి ఇవ్వబడుతుందని గ్యాస్ ఏజెన్సీలో రిజిస్టర్ అయిన మొబైల్ ఫోన్ ద్వారానే గ్యాస్ ను బుక్ చేసుకోవాలని ఆయన కోరారు.. ఎవరు ఆందోళన చందవలసిన అవసరం లేదని వ్యాపారస్తులు కమర్షియల్ గ్యాస్ ను మాత్రమే వాడాలని డొమెస్టిక్ వాడకూడదని ఆయన తెలిపారు.

# గ్రీన్ అంబాసిడర్లకు రూ.21వేలు వేతనం ఇవ్వాలి

రాజాం :పెన్ పవర్ ప్రతినిధి మార్చి 18: మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లు గ్రీన్ అంబాసిడర్లకు కూడా నెలకు రూ.21 వేలు జీతం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాకి సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద బుధవారం గ్రీన్ అంబాసిడర్‌లు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ అలెవేన్స్ రూ. 6వేలు అమలు చేయాలని కోరుతూ మండల ఎఒ పి.లోకేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.సురేష్ మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లకు గత 7 ఏళ్లుగా ప్రభుత్వాలు వీరికి జీతాలు పెంచలేదని, ఒకే విధమైన పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు రూ.21వేలు జీతం ఇస్తున్నారని, గ్రీన్ అంబాసిడర్లకు మాత్రం రూ.6వేలు జీతం ఇస్తున్నారని, అది కూడా ప్రతి నెలా ఇవ్వడం లేదని అన్నారు. 4 నుండి 8 నెలలు బకాయిలు ఉన్నాయని చెప్పారు. ప్రతి నెలా జీతాలు రాకపోవడంతో వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురికావాల్సి వస్తుందన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, కనీసవేతనం, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలన్నారు. బండి రిపేర్లకు ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, సబ్బులు, నూనెలు, యూనిఫాంస్ ఇవ్వాలని అన్నారు.